# కలెక్టర్ చే అభివృద్ధి పనుల పరిశీలన

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

**తొట్టంబేడు, పెన్ పవర్, డిసెంబర్19:**


మండలంలోని చిన్నసింగమాల గ్రామంలో అనిమల్ షెల్టర్ ను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పల్లెలను అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో పల్లె పండుగ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాలోని గ్రామాల్లో గ్రామ సభలు ద్వారా ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అనంతరం పెద్దకన్నలి గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, మండల తహశీల్దార్, ఎంపీడీవో తదితర అధికారులు పాల్గొన్నారు.





# అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని వదిలేశారు?





## అధికారులకు పట్టని భాదితుని గోడు!
## భారీఇసుక డంప్ పై చర్యలు లేవా?

**పలమనేరు డిసెంబరు 19,(పెన్ పవర్):**

గంగవరం మండలంలోని కౌండిన్యా నదిలో గురువారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లను పోలీసులు పట్టుకుని ఆపై వెంటనే వదిలేయడంపై బాధితుల నుండీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రెండు రోజుల క్రితం కౌండిన్య నదిని అనుకొని ఉన్న వ్యవసాయ భూమి క్రింద వైపు పలమనేరు పట్టణానికి చెందిన ఓవ్యక్తి రాత్రి పగలని తేడా లేకుండా నిబంధనలకు మించి భారీఎత్తున ఇసుకను త్రవ్వి తరలిస్తున్నట్లు మండల రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.భాదితుని ఫిర్యాదు మేరకు ఇసుక త్రవ్వుతున్న స్థలానికి గురువారం పోలీసులు చేరుకోగా పలమనేరు రూరల్ పెంగరగుంట మరియు గంగవరం మండలం చెన్నారెడ్డిపల్లె లకు చెందిన రెండు ట్రాక్టర్లలో అక్రమంగా

ఇసుక నింపుతుండగా పట్టుకున్నారు.ఇందులో ఏ.పీ.25, ఏ.సి.6256 మరియు ఏ.పి.03, ఏ.టి.7482 నంబర్లతో గల రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ వద్దకు తరలించి,తరువాత ఏమి జరిగిందో తెలియదు కానీ కాసేపటికి వదిలేశారు. దీంతో అధికారులకు పిర్యాదు చేసిన బాధితుడు ముక్కున వేలేసు కొన్నంత పని అయింది. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఇసుక అవసరమైన వ్యక్తులు లభ్యత ఉన్న చోటు నుండీ తీసుకోవాలని ఆదేశాలు ఉండగా ఇవేమీ పట్టించుకోకుండా కొంతమంది అక్రమంగా ఇసుకను త్రవ్వి పట్టణానికి తరలించి ఎక్కువ మొత్తానికి అమ్మి సొమ్ము చేసుకోవడమే కాకుండా ఇటు అధికారుల ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

**భారీ ఇసుక డంప్ పరిస్థితి ఏమిటి?**

ఇక్కడ కౌండిన్య నదికి అతి సమీపంలో వందలాది లోడ్ల ఇసుకను కొంతమంది నాయకులు రాత్రిపూట భారీ యంత్రాలతో త్రవ్వితెచ్చి నిల్వచేశారు.తరువాత అదును చూసుకొని అర్ధరాత్రి దాటిన తరువాత టిప్పర్లలో నింపి ప్రక్కనున్న కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నట్లు ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి.

**సామాన్యులకు ఉచితఇసుక కలేనా?**

ఇలా కొంతమంది అక్రమార్కుల చర్యలు వలనే ప్రభుత్వం ప్రకటించిన ఉచితఇసుక పథకం కేవలం కలగా మారకుండా పథకం ఉద్దేశ్యం నీరుగారి పోకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కావున ఇప్పటికైనా ఇసుక అక్రమాలపై అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఏ గ్రామానికి వెళ్లినా మధుసూదనుడి అక్రమాలే

*నాటి అక్రమాలు బయటపెట్టడానికే రెవెన్యూ సదస్సులు -ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి*







**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 19**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, వైసీపీ నాయకుల భూకబ్జాలు, అవినీతి అక్రమాలే కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఒకరు సాగు చేసుకుంటున్న భూములను తమవిగా రికార్డులు సృష్టించి స్వాధీనం చేసుకున్న వైసీపీ నాయకుల అక్రమాలు వెలుగుచూస్తున్నాయని తెలిపారు. అంతేగాకుండా ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఫ్రీహోల్డ్ లో పెట్టుకున్నారని చెప్పారు. ఇక ఫించను, రేషన్ కార్డులను అరత లేకపోయినా వైసీపీ నాయకులు పొందుతున్న వైనం వెలుగులోకి వస్తోందన్నారు. ఇలా ఎక్కడ చూసినా ఈ అవినీతి, అక్రమాల తంతు కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాల సమస్య తీరితే గ్రామాల్లో 80 శాతం సమస్యలు పరిష్కారమైనట్లేనని చెప్పారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలిచ్చారు.


దిచిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, చిత్తూరు
(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)
(Fully Computerised CBS Bank)
RBI లైసెన్సు నెం. RPCD. (H).CO.OP./ 18/05.08.03/2011-12, Dt. 28-11-2012

చిత్తూరు జిల్లా మహిళా సంఘాలకు డి.సి.సి. బ్యాంకు నీరాజనం

పొదుపు మహిళ సాధికారతే — మన డి.సి.సి. బ్యాంకు ధ్యేయం

డి.సి.సి. బ్యాంకు 39 బ్రాంచీల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హత మేరకు రూ. 2.00 లక్షల నుండి రూ. 20.00 లక్షల వరకు విరివిగా ఋణములు మంజూరు చేయబడును.

డి.సి.సి. బ్యాంకు 39 బ్రాంచీల ద్వారా పొందే ఋణముల వల్ల స్వయం సహాయక గ్రూపులకు కలుగు ప్రయోజనాలు

* ఋణములపై అత్యంత తక్కువ వడ్డీ10% (కేవలం 83 పైసలు మాత్రమే)
* ఎటువంటి ప్రాసెసింగ్ ఛార్జెస్ లేవు
* ఎటువంటి డాక్యుమెంటేషన్ ఛార్జెస్ లేవు
* ఎటువంటి ఇన్స్పెక్షన్ ఛార్జెస్ లేవు
* ఋణము మంజూరు సమయంలో ఋణ మొత్తం నుండి ఎటువంటి బలవంతపు డిపాజిట్ సేకరణ జరగదు.
* ఎటువంటి ఇన్సూరెన్స్ పథకముల కొరకు ఒత్తిడి చేయడం జరగదు.
* కేవలం రూ. 250/-లతో పొదుపు ఖాతా ప్రారంభము చేయబడును.
* ఇతర బ్యాంకులలో ఋణం పొంది ఋణ ఖాతాను ముగించి తదుపరి డోస్ ఋణం కొరకు వెయిటింగ్‌లో వుండి డి.సి.సి. బ్యాంకునకు మైగ్రేట్ అయ్యే గ్రూపులకు సీనియారిటీని పరిగణలోకి తీసుకొని అర్హత మేరకు ఋణ సౌకర్యం.
* పొదుపు గ్రూపులకు తెలియకుండా వారి ఖాతాల నుండి ఎటువంటి అదనపు ఛార్జెస్ వసూలు చేయబడవు.
* రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చు వడ్డీ రాయితీ మరియు ఇతర మొత్తములు ఖాతాలోకి నేరుగా జమచేయబడును.
* పొదుపు మహిళల్లారా! రండి మన బ్యాంకులో పొదుపు / ఋణ ఖాతా ప్రారంభించండి. మన డి.సి.సి. బ్యాంకు అందించే అద్భుతమైన ప్రయోజనాలు పొందండి. ఎటువంటి అదనపు ఛార్జెస్ లేకుండా సేవలందించే సహకార బ్యాంకును ఆదరించి మిమ్మల్ని మీ యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోండి.

పూర్తి వివరములకు సంబంధిత బ్రాంచి మేనేజరును సంప్రదించండి.

## పత్రాలు సరిలేని మోటార్ సైకిళ్ళు అదుపులోకి.....





**సింగరాయకొండ, పెన్ పవర్....**

పత్రాలు సరిలేని మోటార్ సైకిళ్ళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీఏఆర్ దామోదర్ ఆదేశాలలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సింగరాయకొండ సిఐ హజరత్తయ్య డివిజన్ పరిధిలోని దాదాపు 75 మంది పోలీసులతో గురువారం సింగరాయకొండ బాలిరెడ్డి నగర్ లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వాహనాలను స్వాధీనపరుచుకున్నారు. ఈ సందర్భంలో సింగరాయకొండ ఎస్ఐ బి.మహేంద్ర, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు, జరుగుమల్లి ఎస్సై మహేంద్రా సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు చాలా బాధాకరం- తలపా దామోదర్ రెడ్డి

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 19**

పెద్దల సభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వాక్యాల పై శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చెప్పట్టారు. ఈ సందర్భంగా తలపా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై రాజ్యసభలో చేసిన వాఖ్యలు ఆయనలోని అగ్రకుల భావాన కనపడుతోందని అన్నారు. ఈరోజు భారతదేశంలో ప్రజలందరూ ఒకే తాటిపై స్వతంత్ర ఫలాలను అనుభవిస్తున్నారంటే అందుకు మూల పురుషుడు,ఆధ్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అన్నారు. అటువంటి అంబేద్కర్ పై అమిత్ షా అవమానీయ భాషలో మాట్లాడడం యావత్ భారతదేశాన్ని కలచివేసిందని, అంబేద్కర్ ను కాదు పూజించాల్సింది దేవుడుని అని ఆయన చేసిన వ్యాఖ్యలను వెనువెంటనే వెనక్కు తీసుకుని అంబేద్కర్ కి, దేశప్రజలకు క్షమాపణలు,తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ నాయకులు కరీముల్లా, ఆంటోనీ, ముని రాజా, ఖాదర్బాషా, కలీం, నజీబుల్లా, కరిముల్లా, మస్తాన్, చందు, బద్రి,రేణిగుంట మండల నాయకులు రాహుల్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భూ సంబంధిత, ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

### గత ప్రభుత్వ హయాంలో నియోజక వర్గంలో జరిగిన భూ ఆక్రమనలపై చర్యలు తీసుకోవాలి: ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి





**తొట్టంబేడు, పెన్ పవర్, డిసెంబర్ 19:**

దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, గ్రామాలలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం ఉదయం శ్రీకాళహస్తి నియోజక వర్గం తొట్టంబేడు మండలం విరూపాక్ష పురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు నందు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి తదితర సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 6వతేదీ నుండి వచ్చే నెల జనవరి 8వ తేదీ వరకూ 33 రోజులు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు పీజీ ఆర్ ఎస్ నిర్వహణలో అలాగే కలెక్టర్ నిర్వహించే పీజిఆర్ఎస్ ఫిర్యాదులు అన్నిటినీ పరిశీలిస్తే సుమారు 70 శాతం రెవెన్యూ సమస్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి వాటి పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారు అని, సక్రమంగా నిర్వహించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారం ద్వారా గ్రామాల్లో తగాదాలు తగ్గిపోయి శాంతి భద్రతలు కూడా మెరుగు పడతాయని అన్నారు. గ్రామాలలోని ప్రజలకు సంబంధించిన భూ సంబంధిత మరియు ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో అర్జీలు వస్తున్నాయని, వాటి పరిష్కారం కొరకే ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహణ అని, రెవెన్యూ యంత్రాంగం ప్రజల ముంగిటకు వచ్చి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్డీవో, తహాశీల్దార్ తదితర రెవెన్యూ అధికారులు గ్రామంలోని ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సంబంధిత, భూములకు సంబంధించిన, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే, మ్యుటేషన్ తదితర సమస్యలు ఉంటే వారి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించిన రోజు అర్జీలు స్వీకరించి పరిష్కారం అప్పటికప్పుడే పరిష్కారం ఐతే పరిష్కారం చూపాలని, లేని పక్షంలో 45 రోజులలో నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని తెలిపారు. ఫ్రీ హోల్డ్ మరియు సెక్షన్ 22%జు% తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో రెవెన్యూ అధికార యంత్రాంగం




పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగ పడుతుందని, తహసీల్దార్, రెవెన్యూఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ,మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి,అవసరమైన చోట్ల అటవీ,దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈ అధికార బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని తెలిపారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఉదాహరణకు సర్వే, అడంగల్, 1-%ఔ% రికార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ రోజు మినహా మిగిలిన రోజులలో వచ్చే అర్జీలకు నిర్దేశిత రుసుములు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్ సొసైటీ(%ష్ట్రఊస్త్రఐ%) రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని, రసీదు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో అర్జీలు రాయడానికి రాని వారి కొరకు ప్రత్యేకంగా అర్జీలు రాసేందుకు ఏర్పాటు చేసామని అన్నారు. సదరు సదస్సులలో రెవెన్యూ అంశాలే కాకుండా ఏవైనా ఇతర సమస్యల అర్జీలు వస్తే వాటిని కూడా స్వీకరించాలని అధికారులకు సూచించారు. సదస్సులో అందిన ఫిర్యాదులు 45 రోజుల లోపల పరిష్కరించడం జరుగుతుందని, జనవరి నెలలో సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చేపడతామని తెలిపారు. ల్యాండ్ గ్రాబింగ్ చట్టం గొప్ప చట్టమని, భూ ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఉచిత ఇసుకను అక్రమంగా కొందరు తీసుకెళ్తున్నారు అని ఎంఎల్ఏ తెలిపిన మేరకు పోలీస్, రెవెన్యూ యంత్రాంగం తప్పక చర్యలు తీసుకోవాలని, అలాగే గోకులం షెడ్లు అదనంగా కావాలని కోరిన మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, పీఆర్ రోడ్డు కెకెజి రోడ్డు నుండి విరూపాక్ష పురం వరకు మంజూరు చేస్తామని, గుడికి సంబందించి గ్రామాల్లో సఖ్యతగా ఉండాలని అన్నారు. వర్షాల వలన నష్టపోయిన పంట పొలాల రైతులకు నష్ట పరిహారం, సీడ్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. సీహెచ్సి, పీ హెచ్సి లలో ఖాళీలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, త్రాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, తమకు ఏమైనా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు ఉంటే అర్జీలు ఇవ్వాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, తను అండగా ఉంటానని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకు రావడం జరిగిందని, ఈ చట్టం ప్రకారం ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడితే తప్పక కేసు నమోదు చేసి పిడి యాక్ట్ అమలు చేస్తారని, జైలు శిక్ష సుమారు 8 సం.లు ఆ పైన వరకు ఉంటుందని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలకు మేలు చేయాలని తపన పడుతున్న ప్రభుత్వం అని తెలిపారు. వచ్చే నెల 8 వరకు రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో చుక్కల భూములు, పట్టాల పంపిణీ లలో పలు అవకతవకలు జరిగాయని, బాధితులు సదరు అంశాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మ్యూటేషన్, పేరు, విస్తీర్ణం సవరణలు తదితర అంశాల పరిష్కారం కొరకు ప్రజల వద్దకే అధికారులు వచ్చి పరిష్కార దిశగా చర్యలు చేపట్టడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సదస్సులను నిర్వహించాలని ఆదేశించారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో మండలంలో భూ కబ్జాలు, అక్రమాలు జరిగాయని, అలాగే పలు ప్రభుత్వ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని తదితర అంశాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్ మధుసూదన రావు, ఎంపీడీవో సురేంద్రనాథ్ తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కనులపండువగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిద్దాం

### సమన్వయంతో విజయవంతం చేద్దాం -ముక్కంటి ఆలయ ఈవో బాపిరెడ్డి



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 19**

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వచ్చే ఏడాది జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను కనులపండువగా నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ఈ పండుగను విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఆ మేరకు మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ పరిపాలన భవనంలో గురువారం వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఫిబ్రవరి 21 నుంచి మార్చి 6వ తేదీ వరకు 13రోజుల పాటు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలో ఏయే విభాగం అధికారులు ఏ పనులు చేస్తారో అడిగి తెలుసుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని బ్రహ్మోత్సవాల రోజుల్లో ముక్కంటి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగే 13 రోజుల పాటు ముక్కంటి ఆలయం లోపల నిర్వహించే రూ.2,500, రూ.5వేలు టికెట్లు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలను మరోచోటకు మార్పు చేయాలని పలువురు అధికారులు తమ అభిప్రాయాలను ఈవో దృష్టికి తీసుకొచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ రెండు రకాల రాహు-కేతు పూజా స్థలం మార్పు చేస్తే ఆలయం లోపల భక్తులకు సమస్య లేకుండా దర్శనం చేయించ వచ్చని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు. అయితే ఈ రాహు-కేతు పూజల విషయంలో ఆలోచించి..



అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఈవో బాపిరెడ్డి తన అభిప్రాయం వెలిబుచ్చారు. ఇక మహాశివరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్నందున ఆలయంలో ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఉత్సవాల సందర్భంగా వాహన సేవలు ఆలస్యం కాకుండా చూడాలన్నారు. పూలు, విద్యుత్ అలంకరణలపై కూడా అధికారులు చర్చించారు. పారిశుధ్యం, తాగునీరు, మరుగుదొడ్ల వసతి అంశాలపై కూడా ఈవో బాపిరెడ్డి సమీక్షించారు. బ్రహ్మోత్సవాల వేళ భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి ఆలయంలోని అన్ని విభాగాల అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక పురపాలక, పోలీసు, నీటిపారుదల, రెవిన్యూ, ఆర్టీసీతో పాటు పట్టణ పరిధిలో ఉన్న అన్ని శాఖల సహకారం తీసుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ఆయన కోరుకున్నారు. బ్రహ్మోత్సవాల వేళ సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా బాగా నిర్వహించాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్ రెడ్డి, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, సీఎస్వో నాగభూషణ యాదవ్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 19**

శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.అన్నదానం కార్యక్రమం గురువారం నాడు 23 వ వారం సందర్భంగా బస్టాండ్ సెంటర్లో జనసేన నాయకులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు తేజ, పట్టణ ఉపాధ్యక్షులు జ్యోతిరామ్, పేట చిరంజీవి , సురేష్,హేమంత్ కుమార్, దినేష్ , కొప్పాల వెంకటేష్, లక్ష్మన్,మనీ, శ్రీనివాసులు,ముని చంద్ర, వెంకటరమణ యాదవ్, వెంకటయ్య, సాయి, గురు, ముని కుమార్, గోపి, రమేష్, అల్లా భాష, దివాకర్, చందు,వీర మహిళలు , లక్ష్మి, కవిత, రాజ్యలక్ష్మి, శారద, గాయత్రి, బత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలను ప్రోత్సహంలో ప్రభుత్వ చర్యలేంటి

**పార్లమెంటులో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రశ్న**




**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 19.**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆర్థిక మద్దతు లాంటి అంశాల గూర్చి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో ప్రస్తావించారు. తయారీ రంగంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రత్యేకంగా క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని విస్తరించాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో తెలపాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే పరిశ్రమలకు అదనపు ఆర్థిక మద్దతుతోపాటు క్రెడిట్ నిబంధనలలో సడలింపులపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిశ్రమల పరిధి, కవరేజి వివరాలు తెలపాలన్నారు. ఎంపీ గురుమూర్తి ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభ కరంద్లాజే సమాధానం ఇస్తూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకి యంత్రాలు, పరికరాల కొనుగోలు కోసం టర్మ్ లోన్‌లను సులభతరం చేసినట్లు తెలిపారు. అలాగే ఎటువంటి ఆస్తి గ్యారంటీ, థర్డ్-పార్టీ గ్యారెంటీ లేకుండా క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ ప్రవేశపెట్టుతున్నట్లు యూనియన్ బడ్జెట్ 2024-25లో ప్రకటించారని తెలియజేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సమాచారం ప్రకారం బడ్జెట్ ప్రకటన అమలు చేపట్టామని వివరించారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిధి, కవరేజీకి సంబందించిన ఎటువంటి వివరాలు తెలుపకపోవడం పట్ల ఎంపీ గురుమూర్తి అసతృప్తి వ్యక్తం చేశారు.

# కోవూరులో దోమల నివారణకు పాగింగ్

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 19**

మండలంలోని కోవూరు గ్రామంలో దోమల నివారణకు పాగింగ్ కార్యక్రమం సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా దోమల వల్ల సీజనల్ వ్యాధులు,విషజ్వరాలు,ఇతర అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండుట కోసం గ్రామంలో అన్ని బజార్లలో ఫాగింగ్ చేయించినట్లు మాధవరావు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం మంత్రులను కలిసిన దివి శివరాం









**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 19**

కందుకూరు నియోజవర్గ సమస్యల పరిష్కారం కోసం కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ది వి శివరాం గురువారం రాష్ట్ర సచివాలయంలోరాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణను దేవాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ తో ఆయన మాట్లాడుతూ కందుకూరు తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో పెట్రోల్ బంకు ఏర్పాటు వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని పెట్రోల్ బంకు ఏర్పాటును నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సత్య ప్రసాద్ తీసుకుంటామని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు ను శివరాం కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాళ్లపాడు రిజర్వాయర్ కుడి కాలువ అభివృద్ధి పనులు గురించి వివరించారు. స్పందించిన మంత్రి అధికారులతో తక్షణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మంత్రి నారాయణను కొల్లు రవీందర్ ను ఆనం రామనారాయణ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలుసుకుని నియోజకవర్గ సమస్యల పరిష్కారం అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రికి శివరాం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శివరాంతో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు తోకల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా**

**అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన!**

**మోకాళ్ళ పై కూర్చొని వినూత్నంగా నిరసన**





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం డిసెంబర్ 19**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటాలను కాంగ్రెస్ పార్టీ జెండాలను చేబుని పెద్ద ఎత్తున మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలియజేశారు.

బి.జె.పి హటావో! దేశ్ కు బచావో, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి, కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షా ను తొలగించాలి అని నినదిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ, భారతదేశం పట్ల భారత రాజ్యాంగం పట్ల బిజెపికి, అమిత్ షాకు, మోడీకి గౌరవం లేదని అలాగే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల నమ్మకం లేదని అందువల్లనే మాటిమాటికి అంబేద్కర్ని దూషిస్తూ మాట్లాడటం బిజెపి వారికి ఫ్యాషన్ అయిందని ఇది చాలా దుర్మార్గమని అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అలాగే అతనిని కేంద్ర మంత్రివర్గం నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల ఆది నుంచి బిజెపి వాళ్లు వివక్ష చూపుతున్నారని భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారని అది సమంజసం కాదని అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలను తిరిగి వెనక్కి తీసుకోవాలని భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ...**

ఈవీఎంల టాంపరింగ్ ద్వారా గత పది సంవత్సరాలుగా అధికారంలోకి వస్తున్న బీజేపీకి ప్రజాస్వామ్యం పట్ల, రాజ్యాంగ నిర్మాత పట్ల గౌరవం లేదు. అధికార మధంతో, అహంకారంతో ప్రవర్తిస్తున్నారు. రాజ్యాంగ నిర్మాణం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నేత అంబేద్కర్. ప్రజాస్వామ్యం వైపు భారతదేశాన్ని నడిపించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్ మాట్లాడుతూ అంబేద్కర్ని అవమానించడం చాలా హేయమైన చర్య, అహంకారం తో నోటికి ఇష్టంవచ్చినట్టు మాట్లాడుతున్న బిజెపి నాయకులకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు, అమీషా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి, కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి" అని అన్నారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల చందు నాయక్ మాట్లాడుతూ చరిత్రను వక్రీకరిస్తున్నారు భావి తరాలకు తప్పుదోవ పట్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది, అంబేద్కర్ లాంటి మహనీయులు చేసిన గొప్ప కృషి వల్లనే ఈ రోజుకి మన దేశం ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు వెళ్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల సంఘం అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేష్ రాజ్, కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శ రవి, పార్టీ సీనియర్ నాయకులు , దళిత ఉద్యమ నేత విజయేంద్ర బహుజన్, సంతనూతలపాడు నియోజకవర్గ సెల్ అధ్యక్షులు పులిపాటి రాఘవలు, నాగులుప్పలపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లూరి రమేష్, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్లా జిల్లాని, షేక్ భాష, షేక్ నాయబ్ రసూల్, సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, షేక్ వలి, అంకబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించండి

**పార్టీ శ్రేణులకు బుర్రా పిలుపు**



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 19**

వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈనెల 21వ తేదీన కందుకూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా జన్మదినోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలతో పాటు కేక్ కటింగ్ చేయాలని మాజీ ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించాలని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆ ప్రకటనలో తెలియజేశారు. సంక్షేమ రథసారధి, అభివృద్ధి ప్రదాత, మహిళా సాధికార పక్షపాతి, సామాజిక న్యాయం అమలు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ జన్మదినం కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొనాల్సినదిగా విజ్ఞప్తి చేశారు.

# భార్యపై పై అనుమానంతో భర్త గొడ్డలితో దాడి



**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 19**

భార్యపై అనుమానంతో భర్త గొడ్డలితో దాడి చేసి హత మార్చేందుకు ప్రయత్నించిన సంఘటన మార్కాపురం పట్టణంలో ని ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగింది,, భార్య మరియమ్మ పై అనుమానం పెంచుకున్న భర్త చిన్న కొండయ్య తరచూ ఆమెతో గొడవ పడుతుండేవాడు, ఈ కారణంగా వీరి ఇరువురి మధ్య సఖ్యత లేకపోవడం తో మనస్పర్ధలు మధ్య కాలం గడుపుతున్నారు అయితే భార్యపై మరింత అనుమానం పెంచుకున్న భర్త గురువారం ఉదయం ఆమె ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో దాడి చేశాడు, ఈ సంఘటనలో ఆమె తలకు బలమైన గాయాలయ్యాయి, ఆమె తీవ్ర రక్తస్రావంలో పడి ఉండగా భర్త చిన్న కొండయ్య నేరుగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోయాడు, విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ సైదుబాబు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరి క్షతగాత్రులను ప్రభుత్వం ఏరియా వైద్యశాల తరలించారు, ప్రస్తుతం గాయపడ్డ మరియమ్మ చికిత్స పొందు ఉంది, భార్యపై దాడి చేసి గాయపరిచిన భర్త చిన్న కొండయ్య ఎర్రగొండపాలెం నియోజకవర్గం లోని చిన్న గుడిపాడు లో విఆర్ఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు, పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్తమ యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన పొగాకు పండించాలి

## పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ కృష్ణశ్రీ






**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 19**

ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే నాణ్యమైన పొగాకు దిగుబడి వస్తుందని దక్షిణ ప్రాంత నేలల పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ కృష్ణశ్రీ అన్నారు. జాతీయ పొగాకు పరిశోధన సంస్థ కందుకూరు నందు పొగాకు బోర్డు వారి ఆద్వర్యం లో పొగాకు లో చేపట్టవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులపై దక్షిణ ప్రాంత తేలిక నేలలు, నల్ల రేగడి నేలలు పొగాకు రైతులకు, సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొగాకు బోర్డు గుంటూరు నుంచి మేనేజర్ ప్రొడక్షన్ రీజినల్ మేనేజర్ శ్రీమతి కృష్ణ శ్రీ , మేనేజర్ ఎక్సటెన్షన్ దామోదర్, మేనేజర్ మార్కెటింగ్ ఎక్సపోర్ట్స్ శ్యాం ప్రసాద్ , సిటీఆర్ ఐ కందుకూరు హెడ్ అనురాధ, వేలం నిర్వహణ అధికారి రాజగోపాల్ రెడ్డి, ఇతర శాస్త్ర వేత్తలు, ఇతర కంపెనీ ప్రతినిధులు బోర్డు సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ రైతు సోదరులు పొగకులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు చేపట్టి నాణ్య మైన పొగాకు పండించాలని తెలిపారు. దీనికోసం పొగాకు పంటకు ముందు పచ్చి రొట్ట పైరు సాగుచేయాలని కోరారు. నాట్లు వేసేటప్పుడు నాణ్యమైన నారును మరీ ముఖ్యంగా ట్రే విధానం ద్వారా సాగుచేసిన నారును వాడాలి. దీనివలన పంట అంతా ఒకేసారి పంటకు వస్తుందని తెలిపారు. పొగాకు ప్రధాన పొలంలో ఎరువులను సమతుల్యంగా వాడాలని, మరీ ముఖ్యంగా పొటాష్ ఎరువు వాడాలని కోరారు. దీనివలన పొగాకు లో నాణ్యత వస్తుందని తెలిపారు. పొగాకు లో విచ్చల విడిగా పురుగు మందులు వాడకూడదని అవసరమైన అప్పుడే సిఫార్సు చేసిన మందులు వాడాలని కోరారు. సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి పురుగుల , తెగుళ్ల నివారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు రైతు సోదరులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అంతేకాకుండా పొగాకు సాగు తో పాటు సామాజిక అంశాల పై అవగాహన కల్పించారు. దామోదర్ మేనేజర్ నూతన టెక్నాలజీ లో భాగంగా ఆకు అల్లే పరికరాన్ని రైతు సోదరులు కోసం ప్రదర్శించారు. తర్వాత డ్రోన్ విధానం లో పురుగు మందుల పిచికారీ ని కూడా ప్రదర్శించారు. దీని ద్వారా కార్మికుల మీద ఆధారపడడం తగ్గుతుందని తెలిపారు. అలానే పక్వానికి వచ్చిన ఆకులనే రెలచాలని, పొగాకు బారన్ లో పరిది కి మించి అల్లిన కర్రలను పెట్టకూడదని , కురోమీటర్. ఖచ్చితంగా వాడాలని దీని వలన అగ్ని ప్రమాదాలు నివారించ వచ్చు అని తెలిపారు. గ్రేడు చేసే సమయం లో అన్య పదార్థాలు తీసివయాలని చెప్పారు. పొగాకు బెళ్ళు కట్టేటపుడు తేమ లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని వేలం కేంద్ర పొగాకు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు తనిఖీ





**పీసీపల్లి పెన్ పవర్ డిసెంబర్ 19**

జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు మండలంలోని పెద్ద అలవలపాడు గ్రామంలో గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై జి. కోటయ్య తెలిపారు. ఈ తనిఖీలో హెల్మెట్ ధరించని వాహనదారులకు మరియు మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలో అతిక్రమించిన వారికి అపరాధ రుసుమును విధించినట్లు చెప్పారు. అక్కడికక్కడే జరిమానాల రుసుమును ఆన్లైన్ ద్వారా కట్టించామని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. మోటార్ వెహికల్ యాక్ట్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు . గతంలో విధించిన రుసుములను కూడా వెంటనే ఆన్లైన్ ద్వారా గాని దగ్గర్లో ఉన్న మీసేవ కేంద్రాల వద్దకు గాని వెళ్లి పెండింగ్ లో ఉన్న బకాయిలు కట్టాలని మండల పరిధిలోని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో విధించిన అపరాధ రుసుములను చెల్లించని వారి వాహనాలను తగిన గడువు దాటిన తర్వాత సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఎం.వీ. యాక్ట్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

# ఈ-పంట నమోదు ప్రాముఖ్యత వివరించిన ఏవో రవికుమార్





**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబర్ 18**

రైతులకు ఈ-పంట యొక్క నమోదు ప్రాముఖ్యతను మండల వ్యవసాయ అధికారి బి.రవి కుమార్ వివరించారు. మండలం పరిధిలోని చేవూరు రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామంలో గురువారం ఎం.ఏ.ఓ బి.రవికుమార్ అధ్యక్షతన పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారి రవి కుమార్ ఈ సందర్భంగా ఈ-పంట యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఏదేని పంట వేసిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా మీ యొక్క గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించి, తమ పంటలను తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. దీని వలన ప్రభుత్వం ఎంతమేర ఏ పంట వేశారు, ఎంత దిగుబడి వస్తుంది, ఎంత దిగుమతి లేదా ఎగుమతి చేసుకోవాలి అనేవిషయం నిర్ణయించ బడుతుందన్నారు. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎంత మేర పంట నష్టం సంభవించింది నిర్ణయించి ఎంత బడ్జెట్ అవసరమో నిర్ణయించబడుతుందన్నారు. పరిహారం పొందవలెనన్నా ఈ-పంట నమోదు తప్పనిసరి కావున, రైతు సోదరులందరు తప్పనిసరిగా తమ పంటలను ఈ-పంట లో నమోదు చేయించుకోవాలని ఎం.ఏ.ఓ మనవి చేశారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పీ.రఘు, రైతులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం డిసెంబర్ 19**

నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించి సమాజంలో పేదరికాన్ని నిర్మూలించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని జిల్లాలోనూ సాధించేలా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయటంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన కార్యక్రమాల అమలులో పురోగతిపై సంబంధిత అధికారులతో గురువారం ఆమె ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించేందుకు స్వర్ణాంధ్ర - 2047 ప్రణాళికలో భాగంగా 10 ప్రత్యేక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆమె ప్రస్తావించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన , నైపుణ్యాభివృద్ధి అంశాలు కూడా ఇందులో భాగమని ఆమె చెప్పారు. జిల్లాలోని పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఆయా అంశాలలో అర్హులకు అవసరమైన ప్రభుత్వ సహాయం అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు, ఆసక్తి మేరకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు విస్తృతంగా జాబ్ మేళాల నిర్వహణ పై ఆమె పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పురోగతి పైనా కలెక్టర్ సమీక్షించారు. సంక్షేమ పెన్షన్లు పంపిణీ చేస్తున్న తీరు, గృహ నిర్మాణంలో పురోగతి, సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న విధానం, తదితర అంశాలపై ఆరా తీశారు. ఇళ్ల నిర్మాణంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని నిర్దిష్ట గడువులోగా పూర్తిచేసేలా ఎంపీడీవోలు, హౌసింగ్ ఏ.ఈ.లు సమన్వయంతో పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం హౌసింగ్ అధికారులకే ఈ బాధ్యతను వదిలిపెట్టకుండా మొత్తంగా అభివృద్ధి అధికారి హోదాలో నిరంతరం దృష్టి సారించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు ఆమె చెప్పారు. పూర్తయిన ఇళ్లకు బిల్లులను ప్రభుత్వం సత్వరమే చెల్లిస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి నెలా మొదటి తేదీన పంపిణీ చేస్తున్న సామాజిక పెన్షన్లను కూడా అదే రోజు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. తమ పరిధిలోని సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న హౌస్ హోల్డ్ మ్యాపింగ్, బ్యాంకు ఖాతాల అనుసంధానం, ఇతర విధులు, సిబ్బంది పాటిస్తున్న సమయ పాలన, క్రమశిక్షణ, తదితర అంశాలను మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని ఆమె చెప్పారు. బయోమెట్రిక్ హాజరు, పాఠశాలల్లో టాయిలెట్ల పరిశీలన విషయాల్లో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఎంత మాత్రమూ సహించరాదని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీ.డీ. పీ. శ్రీనివాస ప్రసాద్, జడ్పీ సీఈవో చిరంజీవి, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర , మెప్మా పి.డి. రవికుమార్, బీసీ కార్పొరేషన్ ఈ.డీ. వెంకటేశ్వరరావు, మైనారిటీ కార్పొరేషన్ ఈ.డీ. ధనలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రవితేజ, హౌసింగ్ ఈ.ఈ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# డిఆర్పి లకు మూడు రోజుల రిఫ్రెష్మెంట్ ట్రైనింగ్



**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 19**

మార్కాపురం విద్యా వ్యవస్థకు పునాది అయినటువంటి అంగన్వాడీ వ్యవస్థలో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించడం ద్వారా బాలల సమగ్ర అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన కార్యక్రమం ప్రకాశం జిల్లాలో 2 వేదికలలో ఒకటి యైన జడ్.పి.హెచ్.ఎస్ మార్కాపురం (బాయ్స్) నందు నేడు ప్రారంభమైంది. కోర్సు డైరెక్టర్ అయినటువంటి బి రాందాస్ నాయక్ గారు ప్రారంభోత్సవ ఉపన్యాసం చేస్తూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు సమగ్ర అభివృద్ధి కి సంబంధించినటువంటి ఐదు ప్రముఖమైన డొమెన్స్ ను అభివృద్ధి చేయడంలో అంగన్వాడి ఉపాధ్యాయులకు మౌలికమైన బోధన మెలకువలను ప్రాథమిక అంశాలను అందించి వారిని బలోపేతం చేయడం ద్వారా ప్రాథమిక స్థాయికి పిల్లలను సిద్ధపరచడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులు అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడీ వర్కర్లు ఈ ప్రయత్నాన్ని సఫలం చేయడానికి ప్రముఖ కారకాలుగా ఉంటారు. ఈ విషయాలను చేయడం ద్వారా రాబోయే రోజుల్లో గ్రామాల్లోని మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు సమగ్ర అభివృద్ధి చెందుతారు. అలా అభివృద్ధి ద్వారా భారతదేశంలో ఒక కొత్త అభివృద్ధి అయిన తరం తయారవుతుంది అని చెప్పారు. తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూఈ బృహత్ప్రణాళికకు మనము కూడా ఒకప్రాంతంకావడంఅభినందనీయమని అలాగే ఒక ఆరోగ్యకరమైన భారతదేశం తయారు కావడానికి ఉపాధ్యా యులు ఐసిడిఎస్ లు ఉత్సాహంగా పనిచేయాలని ఆయన తెలిపారు. పిల్లల్లో నూతనతరము నూతన లక్ష్యంలో నూతన సమగ్ర వ్యక్తి ద్వారా ఆరోగ్యకరమైనతరం తయారవుతుంది. శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన మార్కాపురం డిప్యూటీ ఈవో శామ్యూల్ శిక్షణ యొక్క అంతిమ లక్షణాలను పొందడానికి ఆర్పీలు గ్రౌండ్ లెవెల్ లో అంతే ఉత్సాహం తోటి పాల్గొనాలని ఫలితాలు పొందడానికి తన కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం అర్పి దాస్ మాట్లాడుతూ 3-6 సంవత్సరాల పిల్లలను సమగ్ర అభివృద్ధి చెందించడంలో అంగన్వాడీని బలోపేతం చేస్తుందని ఆ బలోపేతమైన అంగన్వాడి వ్యవస్థ ద్వారా సమగ్ర అభి వృద్ధి చెందినటు వంటి విద్యార్థులు గ్రేడ్ వన్ లో చేరుతారని అలాగే ప్రభుత్వం నిర్దేశించి నటువంటి లక్షాలను చేరుకొని పిల్లలు బాల్యంలో వారుపొందవల సినటువంటి అభివృద్ధిని పొందుతారని తెలిపారు.

# రోడ్డు ప్రక్క బీడీ బంకుల వారు నగర పంచాయతీకి ఎక్రోచ్ పన్ను చెల్లిచండి

## మౌఖిక ఆదేశాలు జారీ చేసిన అధికారిణి

**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 19**

గిద్దలూరు పట్టణ ప్రాంతంలో గిద్దలూరు-నంద్యాల జాతీయ రహదారిపై రోడ్డు మార్జిన్ వెంట ఆక్రమించుకొని బీడీ బంకులు , ఇతరత్రా వ్యాపారాలు చేసుకునే వారిని ఎక్రోచ్ మెంట్ పన్ను చెల్లించమంటూ గురువారం నాడు నగరపంచాయతీ అధికారి మౌఖిక ఆదేశాలు జారీచేశారు. కానీ బంకు స్థలం ఆక్రమించిన వారు ఎంత పన్ను కట్టాలి? పన్ను స్థల యజమాని కట్టాలా? లేక స్థలానికి అద్దె తీసుకొనే యజమాని కాట్టాలా అనే ధర్మ సందేహం మొదలైనవి తలెత్తయి. ఇటీవల రోడ్డు మార్జిన్ లో బంకులు తొలగిస్తామని ఒకటికీ రెండుమార్లు నోటీసులు జారీచేశారు . ఇందులో ఒక్క బంకును మాత్రం తొలగించి. మిగతా బంకుల జోలికి వెళ్ళలేదు, ఈ లోగా బంకుల యజమానులు ఎమ్మెల్యే ను ఆశ్రయించారు. వారి గోడు విన్న ఎమ్మెల్యే కనికరించి బంకుల తొలగించ వద్దని అయితే ట్రాఫిక్ కు ఆటంకం లేకుండా , సైడ్ కాలువలో పూడిక తీసేందుకు వీలు ఉండే విధంగా బంకుల ను సైడ్ కాలువకు వెనక్కు వేసుకోమని చెపుతూనే జీవనోపాధికి ఒక్కరికి ఒక బంకు స్థలం కేటాయించి , రెండు ,మూడు బంకుల విస్తీర్ణంలో ఆక్రమించిన వారినుంచి స్థలం స్వాధీనం చేసుకొని అర్హులైన నీరు పేదలకు జీవనోపాధి చేసుకొని జీవించే వారికి కేటాయించమని , అట్లే ప్రభుత్వం స్థలంలో అద్దెల వసూలు కు చరమగీతం పాడాలని అధికారులను ఆదేశించారు. ఆ తరువాత నగరపంచాయతీ అధికారులు తిరిగి సైడ్ కాలువ వెనక్కి మార్కింగ్ ఇచ్చారు. ఆమేరకు కొందరు బంకులను కట్ చేసి వెనక్కి జరుపుకున్నారు కానీ కొందరు పొడుగు చేతుల వారు ఏమాత్రం అధికారుల ఆదేశాలను ఖాతరు చేయక అట్లే కాలం గడుపుతున్నారు. కానీ నగర పంచాయతీ అధికారులు నావైపు కన్నెత్తి కుడాచూడటం లేదని విమర్శలు విపిస్తున్నాయి . మరోసారి 8"6" సైజులో ఒక బంకు వేసుకోమన్నారు . కానీ దాన్నీ అమలు చేయలేదు . రెండు ,మూడు బంకుల మేర విస్తీర్ణంలో ఉన్నవారు అట్లే కొనసాగుతూ సవాల్ విసురుతున్న అధికారులకు చెవిన పడటంలేదనే విమర్శ ఉంది. కాకుండా రైల్వేస్టేషన్ ప్రహరీ వెంట ఉన్న బంకుల ను రైల్వేశాఖ అధికారులు అభివృద్ధి పనుల నిమిత్తం తొలగించారు . దాంతో వారు జీవనోపాధి కోల్పోయారు. వారికి జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది . దక్షిణం వైపు తహశీల్దార్ కార్యాలయం ప్రహరీ వెంట ఆక్రమించి అద్దెలు వసూలు చేస్తున్న వారినుంచి స్థలం స్వాధీనం చేసుకుంటే జీవనోపాధి కోల్పోయిన వారికి స్థలం కేటాయించి జీవనోపాధి కల్పించ వచ్చు ఆదిశగా అధికారులు స్థలాలు కేటాయించి పన్నులు వసూలు చేయాలని బంకుల యజమానులు కోరుతున్నారు ముందు చెప్పిన విధంగానే 8""6" సైజులో స్థలాలు కేటాయించి ఈసమస్యకు చరమగీతం పాడాలని ,బంకు నడుపుతున్న వ్యక్తి నుంచి పన్ను వసూలు చేయాలని, గతం నుంచి స్థలం అక్రమిచి ఇంటి వద్ద కూర్చుని అద్దె వసూలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు బంకు వేసుకొని జీవనం చేసే వారికే పన్ను వేయాలని కోరుతున్నారు.

# బహిరంగ వేలం ప్రకటన

**పొన్నలూరు పెన్ పవర్ డిసెంబర్ 19**

మండల ఆరోగ్య కేంద్రములో పాత ఇనప సామాగ్రి,ప్లాస్టిక్ ఇతర పరికరములు బహిరంగ వేలం 28-12-2024 ఉదయం 11 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో జరుగునని డాక్టర్ రవి కిరణ్ తెలియజేశారు. వేలములో పాల్గొనదళచిన వారు ముందుగా 500 రూపాయలు చెల్లించవలయునని,వేలము నిర్వహించు సమయంలో 2000 రూపాయలు దరావత్తు గా చెల్లించవలయునని,వేలములో నెగ్గిన వారికి మాత్రమే తప్ప మిగిలిన వారికి దరావత్తు చెల్లించబడునని అన్నారు.పాల్గొన దలచిన వారు 27-12-2024 సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు.వేలం నిర్వహణలో సంతృప్తి లేనిచో వేలమును ఆపివేయుటకు మెడికల్ ఆఫీసర్ కు పూర్తి అధికారము కలదని అన్నారు.